అమీర్‌పేట గురుమూర్తి నగర్‌లో అభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్





భవానీ శంకరస్వామి ఆలయంలో రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ జి.నిరంజన్



కార్మికనగర్‌లో భక్తులకు అన్నదానం చేస్తున్న కార్పొరేటర్ సీఎన్ రెడ్డి



బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 1లో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

వైభవంగా మహాశివరాత్రి వేడుకలు

- శివనామస్మరణతో మారుమోగిన శైవాలయాలు
- తెల్లవారుజాము నుంచే పోటెత్తిన భక్తులు

బంజారాహిల్స్, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, సనత్‌నగర్ నియోజకవర్గాల పరిధిలోని శైవాలయాలు శివనామస్మరణతో మారుమోగాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాలకు పోటెత్తారు. శివాలయాల్లో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీనగర్‌కాలనీలోని వెంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో ఉన్న భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో ఉదయం మహాగణపతి పూజ, పుణ్యాహవచనం, మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, ఏక రుద్రాభిషేకం.. సాయంత్రం భ్రమరాంబ మల్లికార్జున స్వామి కల్యాణం, రాత్రి లింగోద్భవన పూజాదికాలు నిర్వహించారు. ఎల్లారెడ్డిగూడ హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో ఉన్న రామలింగేశ్వరస్వామికి ప్రత్యేక అభిషేకం అనంతరం శివపంచాయత, లింగోద్భావం చేశారు. బంజారాహిల్స్ జగన్నాధస్వామి దేవాలయం, హరే కృష్ణ మూవ్‌మెంట్ ఆధ్వర్యంలో స్వయంభు లక్ష్మీనర్సింహస్వామి(స్వర్ణ) దేవాలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు చేశారు. దైవసన్నిధానం, బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 1లోని హనుమాన్ దేవాలయానికి భక్తులు పోటెత్తారు.

బోరబండ, రహ్మత్‌నగర్ డివిజన్‌లలో..

బోరబండ, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): మహాశివరాత్రి సందర్భంగా బోరబండ, రహ్మత్‌నగర్ డివిజన్‌ల పరిధిలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం నుంచి భక్తులు ఆలయాల వద్ద బారులుతీరారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్న ఆవాలయాల వద్ద ఆలయ కమిటీల అన్ని సౌకర్యాలు కల్పించారు. కార్మికనగర్‌లోని గోరఖ్‌నాథ్ శివాలయంలో కార్పొరేటర్ సీఎన్ రెడ్డి, ఏసీపీ వెంకటరమణ , సీఐ ఎస్వీ శేఖర్ ప్రత్యేక పూజలు చేశారు. శ్రీరాంనగర్‌లోని శివాలయంలో రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ పీవీ రాధారెడ్డి, కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జాతీయ సెక్రటరీ పీవీ రవిశేఖర్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ శంకర్ నాయక్ పూజలు చేశారు. వినాయకనగర్‌లో కార్పొరేటర్ సీఎన్ రెడ్డి భక్తులకు అన్నదానం చేశారు.

వెంగళరావునగర్‌లో..

పంజాగుట్ట, ఫిబ్రవరి 26(ఆంధ్రజ్యోతి): వెంగళరావునగర్ డివిజన్‌లోని పలు ఆలయాల్లో బుధవారం మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. వెంగళరావునగర్ ప్రధాన రహదారిలోని రామాంజనేయస్వామి దేవాలయ ఆవరణలోని దుర్గామల్లేశ్వరస్వామి ఆలయంలో ఉదయం మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అభిషేకాలు, అర్చనలు, పూజలు నిర్వహించారు. రాత్రి దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. అనంతరం నంది వాహన సేవలో భాగంగా ఉత్సవ మూర్తులను ఊరేగించారు. జీటీఎస్ కాలనీలోని భవాని శంకరస్వామి ఆలయంలో ఉదయం నుంచి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ జి.నిరంజన్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

పంజాగుట్టలో..

పంజాగుట్ట ప్రధాన రహదారి నిమ్స్ ఎదురుగా ఉన్న ఉమామహేశ్వరస్వామి దేవాలయంలో జరిగిన మహాశివరాత్రి వేడుకలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ప్రత్యేకంగా పరమశివుని ప్రతిమను ఏర్పాటు చేశారు. రాత్రి జాగరణలో భాగంగా భజనలు, భక్తి గీతాల ఆలాపన చేశారు.

ఎర్రగడ్డలో..

ఎర్రగడ్డ, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఎర్రగడ్డలోని నాలుగు గుళ్ల దేవాలయంలోని శివాలయంలో ఘనంగా పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. పలు దేవాలయాల్లో నిర్వహించిన వేడుకల్లో ప్రముఖులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.



నిమ్స్ ఎదురుగా ఏర్పాటు చేసిన మహాశివుడి ప్రతిమ



శ్రీనగర్‌కాలనీ వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలోని శివాలయంలో స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులు..



బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 1లోని హనుమాన్ ఆలయంలో భక్తుల రద్దీ



అమీర్‌పేటలో పూజలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకురాలు కోట నీలిమ



శ్రీరాంనగర్‌లో శివలింగానికి క్షీరాభిషేకం చేస్తున్న విద్యాశాఖ డైరెక్టర్ రాధారెడ్డి, రవిశేఖర్ రెడ్డి



వెంగళరావునగర్‌లో ప్రత్యేక అలంకరణలో దుర్గామల్లేశ్వరస్వామి



ధ్వజారోహణం చేస్తున్న వేద పండితులు

జూబ్లీహిల్స్ టీటీడీ ఆలయంలో ధ్వజారోహణం

బంజారాహిల్స్, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్‌లోని టీటీడీ ఆలయంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా ఉదయం స్వామివారికి సుప్రభాత సేవ నిర్వహించిన అనంతరం వేద పండితులు ధ్వజారోహణం చేశారు. సాయంత్రం శ్రీవారికి పెద్దశేష వాహన సేవ నిర్వహించారు. మార్చి 7 వరకు ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం తిరుమల తరహాలో స్వామివారికి వాహన సేవ నిర్వహించనున్నారు. మార్చి 8న చక్రస్నానంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని ఆలయ వర్గాలు తెలిపాయి.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

పంజాగుట్ట, ఫిబ్రవరి 26(ఆంధ్రజ్యోతి): మరమ్మతుల కారణంగా గ్రీన్‌ల్యాండ్స్ ఏడీఈ పరిధిలోని పలు ప్రాంతాల్లో గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ చరణ్‌సింగ్ తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు 11కేవీ ముకిన్‌పేట్, భరత్‌నగర్ ఫీడర్ల పరిధిలోని భరత్‌నగర్ కాలనీ, మహేశ్వరి నగర్ కాలనీ, శక్తి నగర్, ఎల్ఐజీ, ఈడబ్ల్యూఎస్ ఎంఐజీ, హెచ్ఐజీ క్వార్టర్స్, ఎస్పీనగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏడీఈ పేర్కొన్నారు.

చికిత్స పొందుతూ గుర్తుతెలియని వ్యక్తి మృతి

కవాడిగూడ, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో గాయపడిన గుర్తుతెలియని వ్యక్తి చికిత్స పొందుతూ మృతిచెందిన ఘటన దోమలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. దోమలగూడ ఎస్ఐ కె.శ్రీనివాస్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 10న పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ట్యాంక్‌బండ్‌పై కొందరు గుమిగూడి ఉండటం గమనించారు. పెట్రోలింగ్ సిబ్బంది అక్కడకు చేరుకొన్నారు. 25 సంవత్సరాల వయస్సు గల ఓ గుర్తుతెలియని యువకుడు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఉన్నాడు. రోడ్డు దాటే క్రమంలో యువకుడిని గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో ప్రమాదం జరిగినట్లుగా స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న దోమలగూడ పోలీసులు క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో చికిత్స పొందుతూ అతడు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి ఆచూకీ తెలిసిన వారు దోమలగూడ పోలీసులకు లేదా 9849563715 నంబర్‌కు కాల్ చేసి తెలియజేయాలని ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి కోరారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీమార్చురీకి తరలించినట్లు ఎస్ఐ ఓయూ వీసీకి సర్ సీవీ రామన్ ఎక్సలెన్సీ అవార్డు

అనుమతులు లేకుండా ఎగ్జిబిషన్

- పట్టించుకోని అధికారులు
- ఆదాయం కోల్పోతున్న జీహెచ్ఎంసీ



కార్మికనగర్ క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్

బోరబండ, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): కార్మికనగరలోని క్రీడా మైదానంలో ఓ ప్రవేట్ సంస్థ ఆధ్వర్యంలో ఎలాంటి అనుమతులు లేకుండా ఆటలాడే పరికరాలతో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఈ పరికరాలతో ఆడుకుని ఆనందించాలంటే 30 రూపాయాల నుంచి 120 రూపాయల వరకు వసూలు చేస్తున్నారు. శివరాత్రి సందర్భంగా వ్యాపారం నిర్వహణకు పూనుకున్నారు. గోరఖ్‌నాథ్ శివాలయనికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉండటంతో క్రీడా మైదానంలో ఈ ఏర్పాట్లు చేశారు. అయితే ఎలాంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ నిర్వాహకుల నుంచి స్థానిక నాయకులు కొందరు డబ్బులు వసూల్ చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో నిర్వాహకులు పోలీసుల అనుమతి కోరగా వారు అంగీకరించలేదు. క్రీడా స్థలం జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలోనిది కావడంతో అధికారులను వివరణ కోరగా అనుమతి కోసం తమను సంప్రదించలేదని.. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.

గుడ్డు, చికెన్‌లో పుష్కలంగా పోషకాలు

బంజారాహిల్స్, ఫిబ్రవరి 26(ఆంధ్రజ్యోతి): ప్రతిరోజూ గుడ్డు తినడం వల్ల శరీరానికి కావాల్సిన పోషక విలువలు అందుతాయని పలువురు అన్నారు. జూబ్లీహిల్స్‌లో ఇండియన్ పౌల్ట్రీ ఎకిప్మెంట్ మ్యానుఫాక్చరర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ ప్రొటీన్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు ఉదయ్‌సింగ్ బిగాస్ మాట్లాడుతూ.. కడుపు నింపుకుంటే శక్తి దానంతట అదే వస్తుందనే భ్రమలో చాలా మంది కార్బొహైడ్రేట్స్ తీసుకుంటున్నారని, ఈ ఆలోచన సరికాదన్నారు. శరీరానికి కావాల్సిన పోషక విలువలు గుడ్డు, చికెన్‌లో పుష్కలంగా ఉన్నాయన్నారు. కణజాలాలను నిర్మించడానికి, మరమ్మతులు చేయడానికి, ఎంజైమ్‌లు, హార్మోన్లను ఉత్పత్తి చేయడానికి, ఆరోగ్యకరమైన రోగనిరోధక వ్యవస్థ కోసం ప్రొటీన్ చాలా అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో పోషకాహార నిపుణులు పూజా మఖిజా తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న ఇండియన్ పౌల్ట్రీ ఎక్విప్‌మెంట్ మ్యానుఫాక్చరర్స్ అసోసియేషన్ ప్రతినిధులు

ఓయూ వీసీకి సర్ సీవీ రామన్ ఎక్సలెన్సీ అవార్డు

బర్కత్‌పుర, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగారం2025కు ఎంపికైనట్లు ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్‌నారాయణ ముదిరాజ్ తెలిపారు. ఈ నెల 28న ఉస్మానియా యూనివర్సిటీలో ఆయనకు అవార్డు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు.



ప్రొఫెసర్ కుమార్

వృద్ధాశ్రమం నుంచి మహిళ అదృశ్యం

చందానగర్, ఫిబ్రవరి, 26 (ఆంధ్రజ్యోతి): వృద్ధాశ్రమం నుంచి మహిళ అదృశ్యమైన సంఘటన చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇందిరానగర్‌లో నివాసం ఉండే మున్నూరు నర్సింహులు తల్లి సుజాత (65) చందానగర్ జవహర్‌నగర్ కాలనీలోని అమ్మనాన్న వృద్ధాశ్రమంలో ఉంటుంది. మంగళవారం సాయంత్రం 4.30 గంటలకు ఆశ్రమం నుంచి ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయింది. బంధువులు, స్నేహితుల వద్ద విచారించినా ఆచూకీ లభించకపోవడంతో నర్సింహులు చందానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



సుజాత (ఫైల్)

కేపీహెచ్‌బీలో యువకుడు..

హైదర్‌నగర్, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): ఓ యువకుడు అదృశ్యమైన సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కేపీహెచ్‌బీలో నివాసం ఉండే మేఘావత్ మహేష్ (22) ఈనెల 25వ తేదీన ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. విధులు ముగించుకుని ఇంటికి వచ్చిన అతని సోదరుడు మహేష్ కనిపించక పోవడంతో ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ వచ్చింది. దీంతో అతడు తన స్నేహితులను విచారించాడు. అయినా ఆచూకీ తెలియకపోవడంతో బుధవారం కేపీహెచ్‌బీ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



మహేష్





శిల్పారామంలో 'నాట్యాంజలి'

మాదాపూర్, ఫిబ్రవరి26(ఆంధ్రజ్యోతి): శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మాదాపూర్‌లోని శిల్పారామంలో బుధవారం ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సిద్ద నాట్య కళాసమంతి సుధామాల, వాణి రమణ, రేణుక ప్రభాకర్, చంద్రశేఖర్, భరణి, నళిని ఆధ్వర్యంలో నాట్యాంజలి నిర్వహించారు. శివస్తుతి, రవాణా కృత శివతాండవం, కాలభైరవ వాష్టకం తదితర అంశాలపై చక్కటి ప్రదర్శనతో సందర్శకులను కట్టిపడేశారు.



జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న రాఘవరెడ్డి, సత్యవాణి తదితరులు

చిన్ననాటి నుంచే వేదాలు నేర్పించాలి

- ధర్మపురిక్షేత్రం ట్రస్టీ భారతీయం సత్యవాణి

మియాపూర్, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): చిన్ననాటి నుంచే చిన్నారులకు వేదాలు నేర్పిస్తే వాదాలు ఉండవని ధర్మపురిక్షేత్రం ట్రస్టీ భారతీయం సత్యవాణి అన్నారు. బుధవారం మియాపూర్ దీప్తిశ్రీనగర్ ధర్మపురిక్షేత్రంలోని జ్యోతిర్మయి ఆత్మలింగేశ్వరుని దుర్గామల్లేశ్వరిస్వామి ఆలయ ప్రాంగణంలో స్వామివారిని దర్శించుకోవడానికి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. ఉదయం నుంచే మహాన్యాస రుద్రాభిషేకంలో భక్తులు వేలాదిగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పరంపర సంస్థ గుడిగంటల కార్యక్రమంలో భాగంగా నృత్య ఉల్లాసం పేరుతో ప్రముఖ నాట్యకళాకారుడు ప్రవీణ్‌కుమార్ కళాబృందంచే ఆధ్యాత్మిక నృత్యాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి విశ్వహిందూ పరిషత్ పూర్వ అధ్యక్షుడు రాఘవరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆధ్యాత్మిక శ్లోకాల పఠనం భక్తులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా సత్యవాణి మాట్లాడుతూ.. అంతరించిపోతున్న దేవాలయాలు, ఆధ్యాత్మిక సంస్కృతికి పూర్వవైభవం తీసుకురావడానికి పరంపర సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆధ్యాత్మిక వేత్తలు, భక్తులు పాల్గొన్నారు.



పోలీసులు అరెస్టు చేసిన చోరీకి పాల్పడిన నిందితులు

చోరీకి పాల్పడిన నిందితుల అరెస్ట్

- రూ.5.20 లక్షలు స్వాధీనం

ఉప్పల్, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): కిరాణా దుకాణం షట్టర్ పగులగొట్టి చోరీకి పాల్పడిన నిందితులను సీసీ కెమెరా ఫుటేజీ ఆధారంగా ఉప్పల్ పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.5.20 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. ఉప్పల్ ఇన్‌స్పెక్టర్ ఎలక్షన్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు.. ఉప్పల్ మండే మార్కెట్ అన్నపూర్ణకాలనీలో జ్ఞాన్‌చంద్‌శర్మ నమన్ మార్కెటింగ్ పేరుతో కిరాణా దుకాణం నిర్వహిస్తున్నాడు. ఈ నెల 23న దుకాణం మూసేసి ఇంటికి వెళ్లిన తర్వాత ముగ్గురు దొంగలు షట్టర్ పగులగొట్టి దుకాణంలో ఉన్న రూ.7 లక్షల నగదు తీసుకెళ్లారు. దుకాణం యజమాని ఫిర్యాదు మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు మొదలు పెట్టారు. మూడు రోజుల్లో సీసీ కెమెరా ఫుటేజీ ఆధారంగా నిందితులను పట్టుకున్నారు. ఉప్పల్ రాజ్యలక్ష్మి థియేటర్ వద్ద పోలీసులు తనిఖీలు చేస్తుండగా నిందితులైన మహ్మద్ ఖాదర్, అబ్దుల్ ఖాలీద్, షేక్ అబ్దుల్ మోయిన్ పట్టుబడ్డారు. ఈ ముగ్గురూ గతంలో వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో దొంగతనాలకు పాల్పడి జైలుకు వెళ్లి వచ్చినట్లు పోలీసులు తెలిపారు.

విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించాలి



సైన్స్ ఫెయిర్‌ను పరిశీలిస్తున్న బాలు నాయక్

అడ్డగుట్ట, ఫిబ్రవరి 26(ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించడానికి సైన్స్ ఫెయిర్ దోహదం చేస్తాయని మారేడుపల్లి మండల విద్యాశాఖ అధికారి డిప్యూటీ ఈవో బాలునాయక్ అన్నారు. మంగళవారం నుంచి రెండు రోజులపాటు తుకారాంగేట్‌లోని షిరిడీసాయిబాబా, సరస్వతి విద్యాలయం పాఠశాలల్లో నిర్వహించిన సైన్స్‌ఫెయిర్‌కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు తయారు చేసిన సైన్స్‌ఫెయిర్‌లో బయో డైవర్సిటీ, రోడ్డు రవాణ, సోలార్-విండ్ వీల్‌పవర్, సాంస్కృతిక కార్యక్రమాలు, కుంభమేళ(ప్రయాగరాజ్), పార్లమెంట్, అసెంబ్లీ ఎలా ఉంటుందో తీరుపై విద్యార్థుల ప్రతిభను పరిశీలించారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ ఎల్.శ్రీధర్, వాసవీ శ్రీధర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (హిమ్మత్‌నగర్ బ్రాంచ్) మేనేజర్ శశికుమార్ పాల్గొన్నారు.

అజ్మీర్ షరీఫ్ దర్గాకు చాదర్ సమర్పణ

మారేడుపల్లి, ఫిబ్రవరి 26(ఆంధ్రజ్యోతి): సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో అజ్మీర్ షరీఫ్ దర్గాకు చాదర్ పంపారు. బుధవారం వెస్ట్ మారేడుపల్లిలోని తన కార్యాలయం వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బన్సీలాల్‌పేట్‌లోని ముస్లిం బస్తీకి చెందిన షేక్ ముఖ్రం ఖదీర్, ఎక్రం ఖదీర్, ఇమ్రాన్ ఖదీర్ ఈనెల 28న అజ్మీర్ దర్గాలో చాదర్‌ను సమర్పిస్తారు. కార్యక్రమం లో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు లక్ష్మీపతి, నాగభూషణం, ముస్లిం బస్తీవాసులు పాల్గొన్నారు.

చికిత్సపొందుతూ గుర్తుతెలియని వ్యక్తి మృతి

కవాడిగూడ, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో గాయపడి ఓ గుర్తుతెలియని వ్యక్తి చికిత్స పొందుతూ మృతిచెందిన సంఘటన దోమలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. దోమలగూడ ఎస్‌ఐ కె.శ్రీనివాస్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... ఈనెల 10వ తేదీన పెట్రోలింగ్‌లో భాగంగా పోలీస్ సిబ్బంది అటుగా వెళ్తుండగా ట్యాంక్‌బండ్‌పై కొందరు గుమిగూడి ఉండడం గమనించారు. పెట్రోలింగ్ సిబ్బంది అక్కడకు చేరుకొన్నారు. 25 సంవత్సరాల వయస్సు గల ఓ గుర్తుతెలియని యువకుడు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఉన్నాడు. గుర్తుతెలియని యువకుడు రోడ్డు దాటే క్రమంలో యువకుడిని గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో ప్రమాదం జరిగినట్లుగా స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న దోమలగూడ పోలీసులు గాయపడిన యువకుడిని చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. చికిత్సపొందుతూ యువకుడు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఆయన ఆచూకీ తెలిసిన వారు దోమలగూడ పోలీసులకు గాని లేదా ఫోన్ నంబర్ 9849563715లో తెలియజేయాలని ఎస్‌ఐ కె.శ్రీనివాస్‌రెడ్డి కోరారు. ఈ కేసును దోమలగూడ పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతిచెందిన గుర్తుతెలియని యువకుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీమార్చురీకి తరలించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

కవాడిగూడ, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): ఓ గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని మంగళవారం గాంధీనగర్ పోలీసులు స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. దుర్వాసన రావడంతో స్థానికులు గుర్తించి, పోలీసులకు తెలిపారు. దీంతో గాంధీనగర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని గాంధీమార్చురీకి తరలించారు. ఎస్‌బీఐ కాలనీలోని హాస్టల్ బాల్కానీలోకి నిద్రపోవడానికి వచ్చిన గుర్తుతెలియని యాచకుడు వచ్చి రెండు రోజుల క్రితమే మృతి చెందాడు. హాస్టల్‌లో బాల్కానీకి ఎవరూ వెళ్లకపోవడంతో అతన్ని ఎవరూ చూడలేదు. మంగళవారం మధ్యాహ్నం తరువాత దుర్వాసన రావడంతో హాస్టల్ నిర్వాహకులు గాంధీనగర్ పోలీసులకు సమాచారం అందించారు. ఎస్‌ఐ నర్సింహ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని క్లూస్‌టీం రప్పించి వివరాలు సేకరించారు. అతని ఆచూకీ తెలిసిన వారు గాంధీనగర్ పోలీస్‌స్టేషన్‌లో గానీ లేదా ఫోన్ నెంబర్ 87126 60145లో సమాచారం అందించాలని ఆయన కోరారు.

రైలులో ప్రయాణికురాలి పుస్తెలతాడు చోరీ

బర్కత్‌పుర, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): రైలు ప్రయాణికురాలి బంగారు పుస్తెలతాడును గుర్తుతెలియని దొంగలు తస్కరించారు. కాచిగూడ రైల్వే పోలీస్ స్టేషన్ సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని గుర్రంగూడకు చెందిన లోకేష్‌చారి కుటుంబసభ్యులతో కలిసి తిరుపతికి వెళ్లి తిరుగు ప్రయాణంలో వెంకట్రాది ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కి కాచిగూడకు వస్తున్నారు. గద్వాల రైల్వే స్టేషన్ వద్ద తన భార్య మెడలోని 23 గ్రాముల బంగారు పుస్తెలతాడును గుర్తుతెలియని దొంగలు తస్కరించారు. దీంతో లోకేష్‌చారి కాచిగూడ రైల్వే పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి విచారణ నిమిత్తం మహబూబ్‌నగర్ రైల్వే పీఎస్‌కు బదిలీ చేసినట్లు సీఐ ఎల్లప్ప తెలిపారు.



హమాల్‌బస్తీ శివాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



లాడ్‌బందు శివాలయంలో పూజలు చేసిన కంటోన్మెంట్ పాలక మండలి మాజీ ఉపాధ్యక్షురాలు బాణుక నర్మద మల్లికార్జున్



బన్సీలాల్‌పేట్ డివిజన్ నీలం బాలయ్య దొడ్డిలోని సిద్ది లింగేశ్వర స్వామికి అభిషేకం చేస్తున్న మాజీ మంత్రి, బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు మర్రి శశిధర్‌రెడ్డి

హరహర మహాదేవ..

● ఘనంగా మహాశివరాత్రి పూజలు



కళాసీగూడలో భక్తులకు దర్శనమిచ్చిన రామలింగేశ్వర స్వామి

లష్కర్ భక్తి పారవశ్యంలో మునిగిపోయింది. హరోం హర.. ఓం నమశ్శివాయ.. నామాలతో మారుమోగింది. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా పరమేశ్వరుడిని స్తుతిస్తూ భక్తులు తన్మయం చెందారు. బుధవారం తెల్లవారుజాము నుంచే లష్కర్‌లోని శివాలయాలు భక్తులతో కళకళలాడాయి. ఆలయాల్లో పుణ్యవచనం, గణపతి పూజ, అఖండ దీపారాదన, స్వామివారికి మొదటి అభిషేకం, హారతి, మధ్యహ్నం ప్రత్యేకాభిషేకం, మహానివేదన మహా హారతి కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా డివిజన్లలో ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నేతలు, అధికార అనధికార ప్రముఖులు శివుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ పాలకమండలి మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్, సాద కేశవ రెడ్డి, బాణుక నర్మద మల్లికార్జున్ తదితరులు ఆయా ఆలయాల్లో జరిగిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

- సికింద్రాబాద్, జోన్ బృందం, ఫిబ్రవరి 26(ఆంధ్రజ్యోతి)



మారేడుపల్లి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో శివలింగానికి అభిషేకం చేస్తున్న భక్తులు, పాలకమండలి సభ్యులు



బోయినపల్లిలో శివుడిని దర్శించుకున్న కంటోన్మెంట్ మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్



మారేడుపల్లి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో భవానీ మృత్యుంజయ స్వామిని దర్శించుకుటున్న నార్త్ జోన్ డీసీపీ రశ్మీ పెరుమాళ్, సీఐ వెంకటేశం, భక్తులు



మహేంద్రహిల్స్ శాంతినికేతన్ కాలనీలో పహాడి సాయిబాబా సేవా ట్రస్ట్ (హనుమాన్ మందిర్) ఆధ్వర్యంలో గుట్టపై కొలువుదీరిన మహాశివుడిని దర్శించుకోవడానికి తరలి వచ్చిన భక్తులు



ఉజ్జయినీ మహంకాళి ఆలయ ప్రాంగణంలో శివుడికి అభిషవం చేస్తున్న భక్తులు



పికెట్‌లోని పంచభూత భూమేశ్వర స్వామి ఆలయంలో అభిషేకం చేస్తున్న నిర్వాహకులు ఉమేశ్వరరావు, భక్తులు



తుకారాంగేట్ ఇందిరాలక్ష్మీనగర్ బస్తీలోని మహంకాళి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు



కాచీబౌలీలోని శివాలయంలో స్వామివారిని దర్శించుకున్న బీఆర్‌ఎస్ రాంగోపాల్‌పేట్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, ఉజ్జయినీ మహంకాళి దేవస్థాన మాజీ ధర్మకర్త అరుణ్ భట్



లాలాపేట్‌లోని శివాంజనేయస్వామి దేవస్థానంలో పూజలకు సిద్ధం చేస్తున్న ఆలయ కమిటీ అధ్యక్షుడు ముత్యాలు, వైస్ ప్రెసిడెంట్ కృష్ణ, జనరల్ సెక్రటరీ యాదగిరి, ట్రెజరర్ బోగ రాములు, కార్యవర్గ సభ్యులు



బల్కంపేట సాయిబాబా ఆలయంలో రుద్రాభిషేకం చేస్తున్న భక్తులు



వినాయక ఆలయంలో పూజలు చేస్తున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కోట నీలిమ



అమీర్‌పేట హనుమాన్ ఆలయంలో స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు

ఘనంగా కొలకలూరి పురస్కారాల ప్రదానోత్సవం



పురస్కారగ్రహీతలను సత్కరిస్తున్న అతిథులు

రవీంద్రభారతి, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): కొలకలూరి కుటుంబ సభ్యుల పేరిట ప్రతి ఏటా ప్రదానం చేసే పురస్కారాలను ఈ సారి పలువురు సాహితీవేత్తలను అందజేశారు. బుధవారం తెలుగు వర్సిటీలోని ఆడిటోరియంలో జ్యోతి గ్రంథమాల ఆధ్వర్యంలో కొలకలూరి పురస్కారాల ప్రదానోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కొలకలూరి భాగీరథి కవితా పురస్కారం- జూకంటి జగన్నాథం, కొలకలూరి విశ్రాంతమ్మ నాటక పురస్కారం- టేకుమళ్ల వెంకటప్పయ్య, కొలకలూరి రామయ్య పరిశోధన పురస్కారం- గడ్డం మోహనరావులకు ప్రదానం చేశారు. వీటితో పాటు డా.పి.వాసు, ఆచార్య గుజ్జర్లమూడి కృపాచారి, డా.ఎ.అనురాధ, ఆచార్య టి.రాంప్రకాష్, సుబ్బరాజు తదితరులకు పరిశోధన సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ సాహితీవేత్త కొలకలూరి ఇనాక్ హాజరై పురస్కారగ్రహీతలను సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కొలకలూరి కుటుంబసభ్యుల పేరిట ప్రదానం చేస్తున్న పురస్కారాలను స్వీకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. సభకు అధ్యక్షత వహించిన కొలకలూరి మధుజ్యోతి మాట్లాడుతూ సాహిత్య ప్రపంచాన్ని కుటుంబానికి పరిచయం చేసిన కుటుంబసభ్యుల గురించి వివరించారు. కార్యక్రమంలో పలువురు సాహితీవేత్తలు పాల్గొన్నారు.

రెండేళ్ల సమస్య.. ఒకే రోజులో పరిష్కారం

● కార్పొరేటర్‌పై మండిపడుతున్న అడ్డగుట్ట వాసులు
● కాంగ్రెస్ నేత చొరవతో డ్రైనేజీ పనుల ప్రారంభం



చకచకా డ్రైనేజీ పైప్‌లైన్ పనులు

అడ్డగుట్ట, ఫిబ్రవరి 26(ఆంధ్రజ్యోతి): అడ్డగుట్ట కార్పొరేటర్ ప్రసన్నలక్ష్మి పేరుకే కార్పొరేటర్, ప్రజా సమస్యలను పట్టించుకోకపోవంతో కార్పొరేటర్‌పై అడ్డగుట్ట ప్రజలు తీవ్రంగా మండిపతుడుతున్నారు. రెండేళ్ల క్రితం కార్పొరేటర్ ప్రసన్నలక్ష్మి ఆధ్వర్యంలో అడ్డగుట్ట డివిజన్‌లోని నందనార్‌నగర్ కాలనీలో డ్రైనేజీ, మంచి నీటి పైప్‌లైన్ల కోసం రోడ్లను తవ్వి నిలిపివేశారు.

రెండేళ్ల నుంచి పనులు చేయాలని ఆ కాలనీ వాసులు కార్పొరేటర్ ఇంటికి చెప్పులరి గేలా తిరిగినా ఫలితం లేకపోయింది. ఫోన్ చేస్తే స్విచ్ఛాఫ్, అధికారం భార్యది, పెత్తనం భర్తది కావడంతో కార్పొరేటర్ భర్త లింగాని శ్రీనివాస్‌ను కలుద్దామంటే కలువడు. ఉదయాన్నే ఇంటికి వెళ్తే లేడని చెబుతారు. నందానర్‌నగర్‌లో సమస్య పరిష్కారం కావాలంటే ఆ కాలనీ వాసులు ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసుకొని మంగళవారం కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ ఇన్‌చార్జి ఆదం సంతోష్‌కుమార్ ఇంటికి వెళ్లిన కాలనీ వాసులు నందనార్‌నగర్‌లో సమస్యపై విన్నవించారు. ఆదం సంతోష్ కుమార్ వెంటనే జీహెచ్‌ఎంసీ ఉన్నతాధికారులకు ఫోన్ చేసి నందనార్‌నగర్‌లో డ్రైనేజీ, జలమండలి పైప్ లైన్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. మహాశివరాత్రి పర్వదినం అనికూడా చూడ కుండా అధికారులు వెంటనే కాలనీలో అర్ధాంతరంగా ఆగిపోయిన పనులు చేపట్టారు. నూ తన పైప్‌లైన్‌లను ఏర్పాటు చేసే ప్రక్రియ మొదలు పెట్టారు. 48 గంటల్లో ప్యాచ్ వర్క్స్ పూర్తి అవుతుందని కాంగ్రెస్ నేత అడ్డగుట్ట డివిజన్ మాజీ అధ్యక్షుడు గంటరాజు సాగర్ తెలిపారు. వెను వెంటనే సమస్య పరిష్కరించినందుకు ఆ కాలనీ వాసులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.